తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
సోమవారం
16 డిసెంబర్ 2024
పేజీలు : 08
Follow :

## కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ
# గ్రూప్-2 పరీక్షలు ప్రారంభం

- పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద దేవి





**వరంగల్ బ్యూరో, డిసెంబర్ 15 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్-2 పరీక్షలు కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ హనుమకొండ జిల్లా లో ఆదివారం ప్రశాంతంగా ప్రారంభం అయ్యాయి. ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద దేవి ఆదివారం ఎస్.ఆర్. ప్రైమ్ స్కూలు, కళాశాల, వరంగల్ పబ్లిక్ స్కూల్, మాస్టర్ జి డిగ్రీ అండ్ పీజీ కళాశాల లో గల పరీక్షల కేంద్రాలను సందర్శించారు. పరీక్ష ముగిసిన తర్వాత జవాబు ( ఓ ఎం ఆర్) పత్రాలను జాగ్రత్త గా భద్రపరచాలని, సిబ్బంది అంతా పరీక్షలు ముగిసే వరకు అప్రమత్తం గా ఉండాలి అని ఆదేశించారు.పరీక్షలు నిర్వహిస్తున్న తీరును నిశితంగా పరిశీలించారు. నిబంధనలు పక్కాగా పాటిస్తున్నారా లేదా అన్నది గమనించి పలు సూచనలు చేశారు.తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ సాఫీగా పరీక్షలు నిర్వహించాలని అన్నారు. పరీక్షకు హనుమకొండ జిల్లాలో మొత్తం 33006 మంది అభ్యర్థులకు గాను 16312 మంది హాజరు కాగా 16694 మంది గైర్హాజరు అయ్యారని వివరించారు. ఆది, సోమవారాలలో ఉదయం, మధ్యాహ్నం చొప్పున మొత్తం నాలుగు సెషన్లలో జరిగే గ్రూప్-2 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, పకడ్బందీగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## అద్దె బస్సుల డీజిల్ దొంగతనం

**పరకాల, డిసెంబర్ 15 (జనం సాక్షి):** సర్వీసింగ్ సెంటర్లో ఉన్న అద్దె బస్సుల నుండి డీజిల్ ను దొంగలించిన సంఘటన పరకాల పట్టణంలో జరిగింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని హనుమకొండ రోడ్లో గ్రేన్ మార్కెట్ పక్కన లక్కం రాజేష్ శ్రీలక్ష్మీనరసింహస్వామి సర్వీసింగ్ సెంటర్ నడుపుతున్నాడు. ఈ సర్వీసింగ్ సెంటర్లో ఆర్టీసీ అద్దె బస్సుల మెయింటినెన్స్ జరుగుతున్నది. శనివారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు రెండు బస్సుల నుండి సుమారు 300 లీటర్ల డీజిల్ దొంగిలించినట్లు తెలిపారు. బాధతు ని ఫిర్యాదు మేరకు పరకాల పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

5



## టైగర్ కారిడార్‌ను అడ్డుకుంటాం

- అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాం
- ఎమ్మెల్యే పాల్వాయి హరీష్

## ఈస్‌గాం బోనాల జాతరలో
# భక్తులకు తప్పని ఇబ్బందులు

- మంచి నీటి కోసం భక్తుల ఇక్కట్లు
- జాతరలో నామ మాత్రంగా పోలీస్ బందోబస్తు
- రెచ్చిపోతున్న యాచకులు
- ఇష్టారాజ్యాంగ వాహనాల పార్కింగ్




**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో డిసెంబర్ 15 (జనం సాక్షి) :** జాతర ఏర్పాట్లపై అధికారుల చిన్నచూపు స్పష్టంగా కనిపిస్తోంది. భక్తుల సౌకర్యాలు, ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని సౌకర్యాల కల్పనలో అధికారులు చొరవ తీసుకోవడం లేదని భక్తులు రాబోతున్నారు. జాతరలో కనీసం మంచినీటి నల్లాలు లేకపోవడం, ఉన్న ఒకే ఒక మంచినీటి భావి వద్ద భక్తులు మంచినీళ్ళ కోసం ఇబ్బందులు పడడం ఇక్కడ సర్వసాధారణం అయింది. వివరల్లోకి వెళ్తే కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలంలోని ఇస్ గాం శివ మల్లన్న దేవాలయంలో ప్రతి సంవత్సరం డిసెంబర్ మాసంలో భక్తులు షష్టి బోనాలు నిర్వహించుకుంటారు. ఈనెల ఒకటి నుంచి 29 వరకు షష్టి బోనాలు పోసుకుంటారు. రైతులకు పంట చేతికి వచ్చిన సందర్భంగా కొత్త బియ్యంతో పాయసం వండి నైవేద్యంగా బోనంగా సమర్పించుకుంటారు. ఇక్కడ షష్టి బోనాల జాతర ఉత్సవాలు సుమారు నాలుగువాళ్లపాటు ఘనంగా జరుగుతాయి. షష్టి బోనాల సందర్భంగా నాలుగు ఆదివారాలు,,4 బుధవారాలు పాటు బోనాల ఉత్సవాలు జరుగుతాయి. దేవదాయ శాఖ అధికారులు భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్ల గురించి పెద్దగా పట్టించుకున్న దాఖలాలు లేవు. కనీసం భక్తులకు సరిపడ మంచినీటి నల్లాలు కూడా లేవు. దేవాలయం ఆవరణలో ఒకే ఒక మంచిది బావి ఉంది. గతంలో మంచినీటి ట్యాంక్ ఉండేది. దానికి నల్లాలు ( ట్యాబ్ లు) ఉండేవి. కానీ ఈ మధ్యకాలంలో మిషన్ భగీరథ పైప్లైన్ చేయడంతో కేవలం రెండు నల్లాలు మాత్రమే దేవాలయం ఆవరణలో అధికారులు ఏర్పాటు చేశారు. జాతర ఉత్సవాలకు వేల సంఖ్యలో భక్తులు రావడంతో ఆ మంచినీటి నల్లాలు భక్తుల కు సరిపడ మంచినీటిని అందించలేకపోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగజ్ నగర్ మున్సిపాలిటీ నుంచి, ఇస్గాం గ్రామ పంచాయతీ నుంచి రెండు మంచినీటి ట్రాక్టర్ల ద్వారా మంచినీరు సరఫరా చేస్తున్నారు. భక్తులు మంచినీళ్ల కోసం గొడవ పడి, తోపులాడుకుంటున్నా రు. మంచి నీటి బావివద్ద గుంపులు గుంపులుగా జనాలు మంచినీళ్ల కోసం గొడవ పడుతున్నారు. మిగతా 2లో..

# నేత్ర పర్వంగా దత్త జయంతి వేడుకలు

- వైభవం గా సుగంధ ద్రవ్యముల తో అభిషేకం
- హెూమం.. అర్చనలు అన్న దానం

**వరంగల్ ఈస్ట్, డిసెంబర్ 15 (జనం సాక్షి) :** తైలం తో పౌర్ణమి రోజు గురువు లకే గురువైన అది గురు దత్తాత్రేయ స్వామీ కీ వేలాది మంది భక్తుల దత్త నామస్మరణతో అభిషేకం నిర్వహించుకున్నారు ఆదివారం శ్రీ దత్త జయంతి సందర్భంగా ములుగు రోడ్డు లోని శ్రీ గణపతి సచ్చిదానంద వరద దత్త క్షేత్రం లో కన్నుల పండువగా దత్తాత్రేయ జయంతి పర్వదిన వేడుకలు జరిగాయి ఉత్సవ మూర్తి కీ భక్తులు తైలం అభిషేకం నిర్వహించారు దత్త హెూమం ను అర్చకులు రాపాక గోపి కృష్ణ శర్మ నిర్వహించి పూర్ణహుతి చేసారు.అనంతరం మూల మూర్తి వరద దత్తాత్రేయ స్వామీ కీ సుగంధ ద్రవ్యముల తో అభిషేకం జరిగింది స్వామీ వారికీ మహ అలంకరణ మహ మంగళ హరతులు నిర్వహించారు దాదాపు 3000 మంది భక్తులు వచ్చారు అందరికి తీర్ద ప్రసాదం వితరణ జరిగింది ఈ కార్యక్రమం లో అర్చకులు రాపాక గోపి కృష్ణ శర్మ. ట్రస్ట్ సభ్యులు వైవీ వామన్ రావు.. కృష్ణ ప్రసాద్ .. డాక్టర్ కంటెం లక్ష్మినారాయణ.. బెండల అర్జున్ రావు.. చెకిలం ఏకంబరం.. కేతిరెడ్డి విజేందర్ రెడ్డి.. జూలూరు శ్రీనివాస్.. వద్దే రవీందర్.. తోట





శివకుమార్.. ఓం ప్రకాష్ వడిచర్ల శ్రీనివాస్.. కొక్కుల రాజేంద్ర ప్రసాద్ తో పాటు మాతృ మండలి సభ్యులు.. భక్తులు పాల్గొన్నారు.. వరంగల్ ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ... అడిషనల్ మేజిస్ట్రేట్.. తో పాటు పలువురు అధికారులు.. వ్యాపారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు...



## గుండెపోటుతో విశ్రాంత అంగన్వాడీ టీచర్ మృతి

**వరంగల్ ఈస్ట్, డిసెంబర్ 15 (జనం సాక్షి)**

వరంగల్ నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముత్తినేని రామ్మూర్తి సతీమణి విశ్రాంత అంగన్వాడి టీచర్ ముత్తినేని సునీతా దేవి (65) ఆదివారం మధ్యాహ్నం గుండెపోటుతో హఠాత్ మరణం చెందారు. రంగశాయిపేటలో సుపరిచితురాలైన సునీతా దేవి భౌతికాయాన్ని పలువురు సందర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

# ఖాళీ కడుపుకు బుక్కడు తిండి కొరకు వలస కూలీని బందీ చేస్తున్న పత్తి రైస్ మిల్లర్స్

- స్పందించని జిల్లా లేబర్ అధికారి

**కాటారం డిసెంబర్ 15 జనం సాక్షి:** కాటారం మహా ముత్తారం మండలం పరిధిలోని పత్తి రైస్ మిల్లు యజమానులు లకు చతిస్గడ్ బీహార్ మహారాష్ట్ర మధ్యప్రదేశ్ ఇతర రాష్ట్రాల నుంచి వలస వస్తున్న కూలీలను యజమానులు బంధికారులుగా మారుస్తున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి కూలీలు తరచుగా వరుస వస్తా ఉంటారు . తెలంగాణ రాష్ట్రానికి కూలీల కొరత కారణంగా తెలంగాణ భాష వచ్చే కొందరు వ్యక్తులు బ్రోకర్ గా మారి తీసుకువచ్చి పత్తి రైస్ మిల్లు ఇటుక బట్టీల యజమానులకు అప్పగిస్తా ఉంటారు. ఇక్కడ చేరుకున్న తర్వాత చాలా ఇబ్బందులు పడుతున్నారు తప్పని పరిస్థితుల్లో ఉంటూ వారి యజమానుల వద్ద చెప్పినట్లు చేస్తూ నడుచుకుంటున్నారు . వారికి ఉండేందుకు గదులు కరెంటు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది వారు చేరుకున్న తర్వాత ఇక్కడి పరిస్థితులు వేరే ఉంటున్నవి వారు ఎవరికి చెప్పుకోలేక వచ్చినందుకు కష్టాన్ని ఎదుర్కొంటూ పనులు చేస్తూ నానా ఇబ్బందులు పడుతున్నారు. తీసుకువచ్చిన బ్రోకర్ తనకు పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తూ ఉంటున్నాడు. కూలి రేట్ల విషయంలో వారు అనుకున్న విధంగా లేకుండా యజమానులు చెప్పిన పని చేస్తూ ఉంటున్నారు. వారికి ఆడవారికి 300 మగవారికి 600 చెల్లిస్తున్నట్లు చెప్తున్నారు భారతదేశంలో పరిశ్రమల్లో పనిచేసే వ్యక్తులకు కనీసం గిట్టుబాటు కూలి ఇవ్వాలనేది ప్రభుత్వాలు చెప్తున్నాయి. పరిశ్రమ లో చేసే వ్యక్తులకు దుమ్ము దూళి అనేక పొల్యూషన్స్ ఉండడం వలన ఆరోగ్యం తొందరగా దెబ్బతింటుందని కనీస గిట్టుబాటు కూలి ఇవ్వాలని ప్రభుత్వాలు చెబుతున్నవి రోజుకు పురుషుని కూలి కనీసం 700 వరకు ఇవ్వాల్సి ఉంటుంది ఆడవారికి కూడా మగవారితో సమానం కూలి ఇవ్వాలని పారిశ్రామిక చట్టాలు చెబుతున్నవి. అందుకే సింగరేణి కార్మికులకు చట్ట ప్రకారం వారికి అందాల్సిన వేతనాలు ఇస్తున్నాయి. కానీ మిల్లర్స్ యజమానులు కనీస వేతనం ఇవ్వకుండా వెట్టిచాక చేయిస్తూ లబ్ధి పొందుతున్నారు . ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇంత పని చేయాలని నిబంధన పెడుతూ పనులు తీసుకుంటున్నారు. కుటుంబంతో సహా పనికి వస్తున్న సందర్భంలో వారి పిల్లలకు ఉచిత విద్య వైద్య సౌకర్యాలు కల్పించాలి కాని వారి జీవితాలు బందీలుగా మార్చి విద్య నేర్చుకోకుండా చూస్తున్నారు. జిల్లా లేబర్ అధికారి కనీసం నెలకొకసారి విజిటింగ్ చేయకుండా ఈ ప్రాంతంలో జరిగే కూలీల సమస్యను తెలుసుకోకుండా చూస్తున్నారని ఆవేదన చెందుతున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన కూలీలు తమ పని చేస్తున్న పరిశ్రమలో వివరాలను లేబర్ అధికారి నమోదు చేసుకొని ఈ ప్రాంతంలో ఎంత మంది కూలీలు పనిచేస్తున్నారని వివరాలు నమోదు చేసుకోవాలి వీరి యొక్క పని చేస్తున్న పరిశ్రమలో లేబర్ యాక్ట్ ప్రకారం రికార్డులు నమోదు చేసి జిల్లాలో ఇవ్వాల్సిన అవసరం ఉంది వీరికి ఇచ్చే వేతనాలు పూర్తి వివరాలతో ప్రతినెల పై అధికారులకు తెలియపరచాలి ,. ఇవేమీ లేకుండా కడుపు పట్టుకొని వచ్చిన కూలీల శ్రమ దోపిడి గురవుతున్నారు ఊరు పల్లె విడిచి ఇతర రాష్ట్రాల్లో బతుకు దరువు కోసం వచ్చిన మమ్మల్ని కనికరించాలని ఈ రాష్ట్ర ప్రజలను కోరుతున్నారు .




## ఈస్గాం బోనాల జాతరలో భక్తులకు తప్పని ఇబ్బందులు



జాతర ఆవరణలో పోకిరి పోకిరీల బెడద సైతం ఎక్కువగా ఉందని మహిళలు వాపోతున్నారు. జాతరలో యాచకులు సైతం డబ్బుల కోసం ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తూ, భక్తులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని పలువురు భక్తులు ఆందోళన చేస్తున్నారు. బోనాలు పోసుకునే సమయంలో వారి వద్దకు వచ్చిన యాచకులు డబ్బుల కోసం బలవంతం చేస్తూ, అసభ్యంగా ప్రవర్తిస్తున్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఒకరిద్దరూ సిబ్బంది బందోబస్తు ఏర్పాటులను సరిగ్గా నిర్వహించలేకపోతున్నారని భక్తులు పేర్కొంటున్నారు. దేవాదాయ శాఖ అధికారులకు ఆదాయం రాబట్టుకోవడం పైన ఉన్న ఆలోచన భక్తులకు సౌకర్యాలు కల్పించడంపై లేదని పరువు భక్తులు బహిరంగంగా విమర్శిస్తున్నారు. మరి ఇప్పటికైనా దేవాదాయ శాఖ ఉన్నత అధికారులు స్పందించి భక్తులకు మెరుగైన సేవలు అందిస్తారని వారు కోరుకుంటున్నారు.

### ఆర్థిక సహాయం అందించి అండగా

## నిలిచిన జంగిటి విద్యానాథ్



**బచ్చన్నపేట, డిసెంబర్ 15 (జనంసాక్షి) :**బచ్చన్నపేట మండలంలోని పడమటి కేశపురం గ్రామానికి చెందిన గిద్దల పరమేష్ పల్లి గిద్దల పోచమ్మ మృతి చెందగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్ మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ సహాయంగా 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఆయన వెంట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా సంతోష్ రెడ్డి. గ్రామ మాజీ సర్పంచ్ గిద్దెల రమేష్. ఇందిరమ్మ కమిటీ సభ్యులు సీనియర్ నాయకులు నిమ్మ సంజీవరెడ్డి , జనరల్ సెక్రెటరీ ఎర్రోళ్ల నరసింహా యాదవ్. ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల శివ.సుండు రవీందర్.యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయిత గణేష్, పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

## జిల్లా గ్రంధాలయ చైర్మన్‌కు ఘన సన్మానం



**పరకాల, డిసెంబర్ 15 (జనంసాక్షి):**పరకాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న హనుమకొండ జిల్లా స్థాయి జూనియర్ బాలబాలికల కబడ్డీ సెలక్షన్ కమ్ వన్డే టోర్నమెంట్ కు ముఖ్య అతిథులుగా వచ్చిన తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్లా ఖాన్, హన్మకొండ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా మహమ్మద్ అజిజ్ ఖాన్ ఇటీవల బాధ్యతలు స్వీకరించి ప్రమాణస్వీకారం చేసి, పరకాలకు నూతనంగా విచ్చేసిన సందర్భంగా వారిని శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన ఉమ్మడి పరకాల మండల ఎస్సీ విభాగం అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి సన్మానించారు.. ఈ కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ పరకాల జోన్ అధ్యక్షులు పసుల రమేష్, సీనియర్ కబడ్డీ క్రీడాకారులు గూడెల్లి సదన్ కుమార్, గోవింద సురేష్, ఏకు దేవయ్య,ఏకు సుధాకర్, దుప్పటి సదయ్య, చెరుపెల్లి మొగిలి, కొప్పుల రాజమౌళి, చిర్ర రాజు మరియు కబడ్డీ క్రీడాకారులు పాల్గొన్నారు.


### కళ్లకు గంతలు కట్టుకుని సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన



**నిర్మల్ బ్యూరో, డిసెంబర్15,(జనంసాక్షి):**సమగ్ర శిక్ష విభాగంలో బోధన,బోధనేతర ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్న వారికి ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించి,పేస్కేల్ అమలు చేయాలని కోరుతూ గత పది రోజులుగా జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ముందు ఆందోళన దీక్షలు చేపట్టారు. శుక్రవారం ఉద్యోగులు రోడ్డు పైనే కళ్లకు గంతలు కట్టుకుని నిరసన దీక్షలు చేశారు. .ఈసందర్భంగా పలువురు బాద్యులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్షంలో మాట్లాడిన మాటలు గుర్తు తెచ్చుకొని మా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. డిమాండ్లను పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈసమ్మెకు ,తదితరులు సంఘీభావం తెలిపారు. ఈకార్యక్రమంలో ఉద్యోగులు గంగాధర్,ఆనంద్,నవిత,వీణ,శ్రీలత దేవి,గంగామని తదితరులు పాల్గొన్నారు.

### నూతన వధువులను ఆస్వాదించిన కాంగ్రెస్

## మండల పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్



**పర్వతగిరి, డిసెంబర్ 15 (జనంసాక్షి):**ఓవరంగల్ ఆరేపల్లి డివిఆర్ ఫంక్షన్ హాల్ లో వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన పర్వతగిరి మండలల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ పర్వతగిరి మండల్ రేషన్ డీలర్ అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం బాబు మేనల్లుడు వివాహ నికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన శ్రీనివాస్ నాయక్ ఈ కార్యక్రమంలో పర్వతగిరి మాజీ ఉప సర్పంచ్ రంగు జనార్ధన్ మాజీ ఎంపిటిసి మహమ్మద్ అలీ మండల నాయకులు వంగల రవీందర్ ఎస్టీ సెల్ అధ్యక్షులు బానోతు భాస్కర్, వీరితోపాటు గడ్డం బాబు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులుపాల్గొన్నారు.

## గురువు కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన శిష్యులు

◆ 2002- 2003 బ్యాచ్ విశ్వ భారతి పాఠశాల విద్యార్థులు



**పర్వతగిరి, డిసెంబర్ 15 (జనంసాక్షి):** పర్వతగిరి మండల కేంద్రం విశ్వ భారతి ఉన్నత పాఠశాల యందు విధులు నిర్వహించి ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థాయిలో చేర్చిన అటువంటి గురువు జగదీష్ ఇటీవల ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న 2002-2003 సంవత్సరంలో విశ్వభారతి పాఠశాలలో జగదీష్ గురువు ఆధ్వర్యంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు కన్నీటి పర్యంతమయ్యారు. గురువుకి ఏమిచ్చినా రుణం తీర్చుకోలేని పరిస్థితి గురువు జగదీష్ కుటుంబానికి 2002- 2003 బ్యాచ్ విద్యార్థులు ఏకమై 57,500 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా నీలం రాజు గఫార్ రవి మడ్డిరాజు ముప్పిడి రాజు మాట్లాడుతూ విశ్వ భారతి పాఠశాల యందు వేల మంది విద్యార్థులకు పాఠాలు నేర్పి ఉన్నత స్థాయిలో చేర్చిన గురువు జగదీష్ కుటుంబానికి దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సాయం అందించి గురువు ఆత్మకు శాంతింప చేయగలరని అన్నారు.

### తొర్రూరు పట్టణ కేంద్రంలో ప్రశాంతంగా

## మొదటిరోజు గ్రూప్ 2 పరీక్ష



**తొర్రూరు టౌన్ ,(జనంసాక్షి):** తొర్రూరు పట్టణ కేంద్రంలోని 8 పరీక్షా కేంద్రాలలో ఆదివారం జరిగిన గ్రూప్ 2 మొదటి రోజు పేపర్ 1, పేపర్ 2 పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడం జరిగింది. పట్టణ కేంద్రంలోని అన్ని పరీక్ష సెంటర్లలో ఎలాంటి ఆవంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసు అధికారులు పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగింది. గ్రూప్ 2 అభ్యర్థులకు ఎవరికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరీక్ష కేంద్రాల వద్ద అధికారులు ఏర్పాటు చేయడం జరిగింది.

### గ్రూప్-2 పరీక్షా కేంద్రాలను తనిఖీ

## చేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ బ్యూరో,డిసెంబర్15,(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్-2 పరీక్షలు కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఆదివారం ప్రారంభం అయ్యాయి. జిల్లా కేంద్రంలోని దీక్ష, వశిష్ఠ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలు నిర్వహిస్తున్న తీరును నిశితంగా పరిశీలించారు. నిబంధనలు పక్కాగా పాటిస్తున్నారా లేదా అన్నది గమనించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ సాఫీగా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఆదివారం ఉదయం సెషన్‌లో జరిగిన పరీక్షకు జిల్లాలో మొత్తం 8,080 మంది అభ్యర్థులకు గాను, 4,146 మంది హాజరు కాగా, 3,934 మంది గైర్హాజరు అయ్యారని వివరించారు. ఆది, సోమవారాలలో ఉదయం, మధ్యాహ్నం చొప్పున మొత్తం నాలుగు సెషన్లలో జరిగే గ్రూప్-2 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, పకడ్బందీగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వెల్లడించారు.ఈ పరిశీలనలో రీజినల్ కోఆర్డినేటర్ పీజీ రెడ్డి, పర్యవేక్షణ అధికారులు శ్రీనివాస్, గోపాల్, రవికుమార్, తాహసిల్దార్లు రాజు, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# వార్షిక నిర్దేశిత లక్ష్యాన్ని సాధించాలి

◆ సింగరేణి సి అండ్ ఎండి ఎన్.బలరాం



**నస్పూర్, డిసెంబర్ 15, (జనంసాక్షి):** శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ 32 లక్షల వార్షిక నిర్దేశిత లక్ష్యాన్ని తప్పనిసరిగా సాధించాలని సింగరేణి సి అండ్ ఎండి ఎన్.బలరాం అన్నారు.ఆదివారం శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్పి ఓపెన్ కాస్ట్‌ని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ ఎల్.వి. సూర్యనారాయణ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ శ్రీరాంపూర్ ఏరియాకే తలమాణికమన్నారు.శ్రీరాంపూర్ ఏరియా నుండి నిర్దిష్ట లక్ష్యాన్ని సాధించడంలో ఎస్ఆర్పి ఓపెన్ కాస్ట్ ప్రముఖ పాత్ర వహిస్తుందనన్నారు.ఓబి కాంట్రాక్ట్ కంపెనీ 330 లక్షల క్యూబిక్ మీటర్ల నిర్దేశిత లక్ష్యాన్ని సాధించాలన్నారు.ఉత్పత్తి చేసిన బొగ్గును సరైన సమయంలో వినియోగదారుడికి చేరేలా చూడాలని గని ఉద్యోగులకు, అధికారులకు సూచించారు.రక్షణతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదకత సాధనగా సింగరేణి ముందుకు సాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ టి శ్రీనివాస్,గని మేనేజర్ బ్రహ్మాజీ,రక్షణ అధికారి శ్రీనివాస్,సర్వే అధికారి సంపత్, శ్రీరాంపూర్ ఏరియా సెక్యూరిటీ అధికారి జక్కారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముకుంద కాలనీలో ఘనంగా శ్రీ ద్వారక అపార్ట్మెంట్ ప్రారంభోత్సవం



**వరంగల్ ఈస్ట్, డిసెంబర్ 15 (జనంసాక్షి):** శ్రీ ద్వారక అపార్ట్మెంట్ ప్రారంభోత్సవ వేడుకలు ఆదివారం అట్టహాసంగా ఆరంభమయ్యాయి. వరంగల్ ఉర్సు గుట్ట బైపాస్ రోడ్, ముకుంద కాలనీలో సత్యం గ్రూప్ నిర్మించిన శ్రీ ద్వారక గృహ సముదాయాలకు ప్రారంభోత్సవం చేశారు. వారికి ఇంటి తాళంచెవులు అందజేశారు. ఈరోజు తెల్లవారుజాము నుంచి గణపతి, నవగ్రహ, మహా మృత్యుంజయ హెూమం నిర్వహించారు. అలాగే భూ వరాహ సహిత జయలక్ష్మి, నరసింహ మూల మంత్ర హవనము, దశమహావిద్య హవనము బ్రహ్మ శ్రీ యల్లంభట్ల సీతారామ శాస్త్రి ఆధ్వర్యంలో విశిష్ట పూజలు, హెూమాలు నిర్వహించారు. అనంతరం వేద పండితుల ఆశీర్వచనం, తీర్థ ప్రసాద, భోజన కార్యక్రమాలు చేపట్టారు. ఈ ఆహ్వాన వేడుకులకు పెద్ద ఎత్తున సత్యం గ్రూప్ కస్టమర్ల, వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు, బంధు మిత్రులు, శ్రేయోభిలాషులు హాజరై అభినందించారు. ఈ సందర్భంగా నూతనంగా నిర్మించిన గృహ సముదాయము, విల్లాలను తిలకించి, గృహ ప్రత్యేకతలు తెలుసుకుని ఆనందం వ్యక్తం చేశారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన

కోడూరు శివకుమార్ గౌడ్ బచ్చన్నపేట (జనంసాక్షి) మండలంలోని కొన్నే గ్రామానికి చెందిన పిట్టల కేశవులు తండ్రి పిట్టల చంద్రయ్య అనారోగ్యంతో మృతి చెందగా విషయాన్ని తెలుసుకున్న సామాజికవేత్త కోడూరు శివకుమార్ గౌడ్ మృతుని ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం చెప్పి అంత్యక్రియలకు 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు . విషయం తెలిసిన వెంటనే వచ్చి ఆర్థిక సాయం అందించినందుకు కోడూరు శివకుమార్ గౌడ్కు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మల్ల సిద్దిరా ములు. ఇటికాల అభినయ్. సొప్పరి కొమురయ్య. సిద్ధి రాములు తదితరులు పాల్గొన్నారు.



# అబ్బాయి పాలెం గ్రామ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

◆ ఇంటింటి సర్వేలో సిపిఐ(ఎం) డిమాండ్




**మరిపెడ, డిసెంబర్ 14 (జనంసాక్షి):** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం అబ్బాయి పాలెం గ్రామంలో పేర్కొపోయిన పలు గ్రామ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఐ (ఎం) గ్రామపంచాయతీ అధికారులను కోరింది. ఆదివారం సీపీఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సర్వే బృందం సభ్యులు మాల గూడెం, పాత బజారు, ఎస్సీ కాలనీలో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను గుర్తించారు. గ్రామానికి ఐమాక్స్ లైటింగ్ వచ్చిన తర్వాత పలు కాలని, తండాలలో సందు బజార్లలో ఉన్న వీధిలైట్లను గత కొన్ని నెలల నుండి వీధిలైట్లు పెట్టకుండా దాటి వేస్తున్నారని సిపిఐ (ఎం) సర్వే బృందానికి పలు కాలనీవాసులు సర్వేలో తెలిపారు. గ్రామపంచాయతీ పరిధిలో 4,5 వార్డులలో సరైన డ్రైనేజీ లేకపోవడంతో ఇండ్లలో ఉన్న నీరు బయటకు వచ్చి రోడ్లన్నీ బురదమయంగా మారుతున్నాయని తెలిపారు. ఈ వార్డులలో పర్మనెంట్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు న్యాయం జరగడం లేదని పలు తండాలకు చెందిన గిరిజనులు తెలిపారు. 500 రూపాయల గ్యాస్ సబ్సిడీల కోసం దరఖాస్తు చేసిన నేటికీ సబ్సిడీ తమ అకౌంట్ లో పడటం లేదని ఆవేదన చెందారు. వికలాంగులకు, వృద్ధులకు, వితంతువులకు ఆసరా పింఛన్లు కొత్తగా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు వెంటనే పింఛన్ ఇవ్వాలని వారు కోరారు. గ్రామంలో మంచినీటి బావిలో అల్లం బీ సింగ్ పౌడర్ క్లోరిన్ బిల్లలు వేయాలని కోరారు . ఈ సర్వే కార్యక్రమంలో సిపిఐ (ఎం) మండల నాయకులు జిన్నా లచ్చయ్య, గ్రామశాఖ కార్యదర్శి కొండ ఉప్పలయ్య, నాయకులు నందిపాటి వెంకన్న, ఎర్ర వెంకన్న, జిన్న మాధవి, సుజాత, స్థానికులు అనపర్తి ఉపేందర్, జిన్నా ఉపేంద్ర సోమయ్య , తీగల శ్రీను,ఎల్లమ్మ, లలిత, బిక్షం, నందిపాటి కాంతమ్మ, తదితరులు ఉన్నారు.

# వర్గీకరణ తరువాతే ఖాళీలు భర్తీ చేయాలి



**పరకాల, డిసెంబర్ 15 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీల వర్గీకరణ తరువాతే ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి పరకాల మండల ఇంచార్జ్ ఏకు శంకర్ మాదిగ డిమాండ్ చేశారు. ఆదివారం రోజున పరకాల పట్టణంలో బొచ్చు ప్రశాంత్ మాదిగ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్త కమిటీల నిర్మాణాల్లో భాగంగా ఈనెల 18 పరకాల మండలం నూతన కమిటీ కోసం కార్యకర్తల ముఖ్య సమావేశం ఏర్పాటు చేశామన్నారు.మాలల కొమ్ముకాస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే స్పందించి గ్రూప్ తో నోటిఫికేషన్‌లో ఖాళీల భర్తీని వర్గీకరణ అమలు తర్వాతే నిర్వహించాలని లేనిపక్షంలో స్థానిక సంస్థల ఎలక్షన్లలో మాదిగలు కాంగ్రెస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడిస్తారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘ వివిధ గ్రామాలు కామారెడ్డి పల్లె, లక్ష్మీపురం, నాగారం, పైడిపల్లి ,పోచారం, వేల్లంపల్లి గ్రామాల నాయకులు మాదిగ ఉద్యోగుల సంఘం నాయకులు రేణిగుంట్ల శివ కుమార్ మాదిగ, బొమ్మ కంటి శంకర్ మాదిగ, పెండల శోభన్ మాదిగ, కొయ్యడ రఘుపతి మాదిగ, మంగళపల్లి కుమార్ మాదిగ, పెండల చంద్ర మౌళి, తిక్క శ్రీను, బొచ్చు విక్రమ్ మాదిగ, తిక్క దిలీ ప్ మాదిగ, తిక్క రఘు మాదిగ ,ఒంటేరు భరత్ మాదిగలు పాల్గొన్నారు.

# మెపా జిల్లా అధ్యక్షులుగా తాళ్ల రవీందర్ ముదిరాజ్

◆ నియామక పత్రం అందించిన పుదీ దేవేందర్ ◆ అధ్యక్షుడు ఉపాధ్యక్షులుగా ఎన్నికైన వారిని అభినందిస్తున్న దేవేందర్



**వరంగల్ ప్రతినిధి: డిసెంబర్ 15 (జనంసాక్షి):** ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (మెపా) వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా తాళ్ళ రవీందర్ ముదిరాజ్ ఉపాద్యాక్షులు గా ఎలబోయిన రాజు ఎన్నికయ్యారు.ఆదివారం ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై వరంగల్ జిల్లా మెపా అద్యక్షులుగా దుగ్గొండి మండలం,చంద్రయ్య పల్లి కి చెందిన తాళ్ళ రవీందర్ ముదిరాజ్ ను,జిల్లా ఉపాధ్యక్షులుగా ఎలబోయిన రాజు ముదిరాజ్ లను రాష్ట్ర కమిటీ సూచన మేరకు రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్ రాష్ట్ర కార్యదర్శి దండు చిరంజీవి ముదిరాజ్‌లు ఎన్నిక చేసి తాళ్ళ రవీందర్ ముదిరాజ్ కు, ఎలబోయిన రాజు లకు నియామక పత్రాలు అందజేశారు.అనంతరం నూతంగా ఎన్నికైన తాళ్ళ రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో అన్ని మండల కమిటీలు ఏర్పాటు చేస్తానని, జాతి అభివృద్ధి, ఐక్యత కోసం, రిజర్వేషన్ సాధన కోసం కృషి చేస్తానని ఈ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్, కార్యదర్శి దండు చిరంజీవి కుమార్ ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్ లతో మెపా రాష్ట్ర,వరంగల్ జిల్లా కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.అనంతరం ఈ సమావేశ ముఖ్య అతిథి మెపా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ... రానున్న రోజుల్లో ముదిరాజ్‌లు ఐక్యంగా ఉండి,స్థానిక ఎన్నికలలో ముదిరాజ్‌ల సత్తా చాటాలని అన్నారు.రిజర్వేషన్ కోసం ప్రభుత్వంపై పోరాటం చేయాలని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి దండు చిరంజీవి ముదిరాజ్ మాట్లాడుతూ.... ముదిరాజుల కోసం మెపా ఎల్లవేళలా ముందు నడుస్తుందని, ముదిరాజుల విద్యా, ఉద్యోగాల కోసం కృషి చేస్తుందని, అనంతరం నూతన కమిటీ సభ్యులకు రాష్ట్ర కమిటీ పక్షాన రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర కార్యదర్శి దండు చిరంజీవి, ఉపాధ్యక్షులు పొన్నం రాజు,హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి అమ్మగారి శ్యామ్ ముదిరాజ్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ, ఉపాధ్యక్షులు సంకెళ్ళ శ్రీధర్, ఆళ్ళ నరేష్ ముదిరాజ్, సింగారపు రామ కృష్ణ ,నీరటి రాజు,రావుల కిరణ్ ముదిరాజ్ లతో పాటు కుల బందువులు పాల్గొన్నారు.




బీసీలకు 42శాతం రిజర్వేషన్

# పెంచిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలి

◆ బిసి ఆజాద్ యూత్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ క్యాతం మహేందర్



**భూపాలపల్లి,(జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బీసీ ఆజా ద్ యూత్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ ఆదేశాల మేరకు, భూపాలపల్లి జిల్లా కన్వీనర్ క్యాత0 మహేందర్ ఏర్పాటు చేసిన ప్రైవేటు వేదికలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆది నాయకత్వం బీసీలకు 42 శాతం రిజర్వే షన్ కల్పిస్తానని కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా ప్రకటన చేయడం జరిగింది, కులగన చేసి నప్ప టికీ రిజర్వేషన్స్ ప్రకటించకుండా ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్నది. ఈ విషయంలో బీసీ లకు అన్యాయం జరుగుతే రానున్న రోజుల్లో బీసీల ఆగ్రహానికి గురి కావడం తప్పనిసరి అవుతుంది. ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో పెంచిన తర్వాతనే ఎన్నికల నిర్వహించాలని లేనిచో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని లేదంటే అన్ని కుల సంఘాలు, అన్ని రాజకీయ పార్టీలతో కలిసి పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేయడానికి బీసీ ఆజాద్ యూత్ ఫెడరేషన్ ముందుంటుంది చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్యామల హరీష్, చిలుక సమ్మయ్య ,బండి రాజు, గువ్వల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ గ్రూప్-2 పరీక్షలు ప్రారంభం

◆ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు




**ములుగుప్రతినిధి,డిసెంబర్14(జనంసాక్షి):** రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్-2 పరీక్షలు కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఆదివారం ప్రారంభం అయ్యాయి. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలు నిర్వహిస్తున్న తీరును నిశితంగా పరిశీలించారు. నిబంధనలు పక్కాగా పాటిస్తున్నారా లేదా అన్నది గమనించి పలు సూచనలు చేశారు. కమిషన్ మార్గదర్శ కాలను పాటిస్తూ సాఫీగా పరీక్షలు నిర్వహించాలని అన్నారు.

# ధర్మసాగర్ దేవాదుల నీటి విడుదల



**భీమదేవరపల్లి డిసెంబర్15(జనంసాక్షి):** భీమదేవరపల్లి మండలంలోని కొప్పూరు కొత్తపల్లి గ్రామం నుంచి రైతులు ధర్మసాగర్‌కు వెళ్లే ఉత్తర దేవాదుల కెనాల్‌కు నీటిని విడుదల చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలు జారీ చేశాడు. వెంటనే అధికారులు స్పందించి దీనితో ఆదివారం రైతులు అధికారులు కలిసి ధర్మసాగర్ రిజర్వాయర్ నుంచి కెనాల్ కు నీటి విడుదల చూశారు.రచ్చ సంపత్, గద్ద కుమారస్వామి, మీసం మహేష్,గజ్జి వీరయ్య,మండల మహేందర్,తదితరులు ఉన్నారు.

పట్టాభి రామస్వామి దేవాలయ అర్చకులుగా

# గోవర్ధనం నరసింహచార్యులు



**గణపురం, (జనంసాక్షి):** గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయ అర్చకులుగా గోవర్ధనం నరసింహచార్యులును నియమించినట్లు ఆలయ ధర్మకర్త జంగిలి శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం గ్రామస్థులు గ్రామ పెద్దల సహకారంతో ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకొని శ్రీ వైష్ణవ సాంప్రదాయ ప్రకారం రేపు సోమవారం నుండి వేద పండితులు గోవర్ధనం నరసింహచార్యులును ఆలయ అర్చకులుగా నియమించి సోమవారం ఆలయ సంప్రోక్షణ, హెూమం స్వామి వారి తిరుమంజన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆలయ ధర్మకర్త జంగిలి శ్రీనివాసరావు తెలిపారు. అనంతరం సోమవారం ఉదయం ధనుర్మాస ఉత్సవాలను ఘనంగా ప్రారంభించనున్నట్లు శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు రేపాక రాజేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి చోటే మియా, మండల కాంగ్రెస్ అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, మాజీ గౌడ సొసైటీ అధ్యక్షులు మార్క కొమురయ్య గౌడ్, ఓరుగంటి కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కాళేశ్వరం పేరుతో ఆర్థిక దోపిడి

- బిఆర్ఎస్ పదేళ్ల పాలన అవినీతి అక్రమాలకు నిలయం
- మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ సాగర్ రావు



**మంచిర్యాల ప్రతినిధి,(జనంసాక్షి):**బిఆర్ఎస్ పదేళ్ల పాలన అవినీతి అక్రమాలకు నిలయంగా మారిందని, కాళేశ్వరం పేరుతో ఆర్థిక దోపిడీకి పాల్పడ్డారని మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు స్పష్టం చేశారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు బిఆర్ఎస్ పార్టీ నాయకుల విధానాలపై ధ్వజమెత్తారు . కాళేశ్వరం ప్రాజెక్టు నుండి ఒక్క లీటరు నీటిని తీసుకోకుండా ఒక కోటి 53 లక్షల టన్నుల వడ్లను పండించామని , రైతు సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని పేర్కొన్నారు. విద్యార్థుల సంక్షేమం కోసం16 సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం మెస్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీలను పెంచామని అన్నారు. గత బిఆర్ఎస్ పార్టీ హయాంలో రైతులు ఎంతో నష్ట పోయారనీ విమర్శించారు. ఒక్కొక్క బిఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రతి పథకంలో అవినీతికి పాల్పడ్డారనీ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు పదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని దోచుకున్నారనీ తెలిపారు. 2లక్షల రూపాయల రుణమాఫీ 89 శాతం పూర్తి అయ్యిందని కొంత మంది రైతుల డాక్యుమెంట్స్ సరిగా లేకపోవడంతో రుణమాఫీ కాలేదు, త్వరలోనే పూర్తి స్థాయిలో రుణ మాఫీ అమలు చేస్తామని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేసిన అప్పులకు ఇప్పటివరకు 62 వేల కోట్ల రూపాయల వడ్డీ చెల్లించామని అన్నారు. స్థానిక బిజెపి పార్టీ నాయకులు కొత్త బిచ్చగాళ్ల లాగా మాట్లాడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాడ్డాక వ్యవసాయ రంగంపై 54 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టి రైతులను ఆదుకున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందు పరిచిన ప్రతి అంశాన్ని అమలు చేస్తున్నామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ కింద 155 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు పాల్గొన్నారు.

# జిల్లాలో టైగర్ కారిడార్ ఏర్పాటును అడ్డుకుంటాం

- అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాం
- ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో (జనంసాక్షి) :**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో టైగర్ కారిడార్ ఏర్పాటును అడ్డుకుంటామని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వా యి హరీష్ బాబు అన్నారు. ఆదివారం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన బిజెపి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల సిర్పూర్ నియోజకవర్గంలో పర్యటించిన పీసీసీఎఫ్ వేలు సింగ్ జిల్లాలో టైగర్ కారిడారు ఏర్పాటుకు సంబంధించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు. దీనిపై ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ప్రజల అభిప్రాయాలు గాని, ప్రజా ప్రతినిధుల అభిప్రాయాలు గాని తెలుసుకోకుండా టైగర్ కారిడార్ ఏర్పాటుకు ఎలా ముందుకు వెళ్తారని అధికారులను ప్రశ్నించారు. టైగర్ కారిడార్ ఏర్పాటు చేస్తే అనేక గ్రామాలలో ప్రజలను కాని చేయాల్సి వస్తుందని అన్నారు. అలాగే ఎంతోమంది రైతులు తాము సాగు చేసుకుంటున్న భూములను కోల్పోవాల్సి వస్తుందని తెలిపారు. జిల్లాలో ఇప్పటికీ ఎంతోమంది టైగర్ బారిన పడి చనిపోయారని అన్నారు. ప్రజలను పులుల నుంచి రక్షించడంలో అటవీశాఖ యంత్రాంగం పూర్తిగా వైఫల్యం చెందిందని అన్నారు. అవసరమైతే అసెంబ్లీలో ఈఅంశాన్ని బిజెపి ఆధ్వర్యంలో లేవానత్తు తామని అన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ టైగర్ కార్డార్ ప్రతిపాదన ముందుకు వస్తే బిజెపి ఆధ్వర్యంలో ప్రజలను కూడగట్టు కుని పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఆసిఫాబాద్ జిల్లా ఇంచార్జ్ శ్రీలక్ష్మి, సతీష్, అరిగల నాగేశ్వరరావు , కొంగ సత్యనారాయణ పాల్గొన్నారు.

# 2వ విడత గొర్ల పంపిణీకై నగదు బదిలీ 2 లక్షల రూపాయలు అమలు చేయాలి

- జీఎంపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మనబోయిన యాకయ్య
- గొల్ల కురుమల హక్కుల సాధనకై డిసెంబర్ 19 చలో హైదరాబాద్ కరపత్రాల ఆవిష్కరణ



**తొర్రూరు, డిసెంబర్ 15 (జనంసాక్షి) :**ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రెండవ విడత గొర్ల పంపిణీ చేస్తానని ఇచ్చిన హామీని నెరవేర్చాలని.. గత ప్రభుత్వ హయాంలో మొదటి విడత పంపిణీలో జరిగిన అవకతవకలకు అవినీతికి తావు లేకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం లబ్ధిదారుల వ్యక్తిగత ఎకౌంట్లోకి 2 లక్షల రూపాయల నగదు బదిలీ చేసే విధంగా హామీని అమలు చేయాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం (జీఎంపీఎస్) రాష్ట్ర కమిటీ సభ్యులు కొమ్మనబోయిన యాకయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం తొర్రూరు మండలం చర్లపాలెం గ్రామంలో జీఎంపీఎస్ తొర్రూరు మండల అధ్యక్షుడు ఎద్దు ఐలయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద రెండో విడత గొర్రెల పంపిణీ పథకం అమలుకై ధర్నా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కొమ్మనబోయిన యాకయ్య మాట్లాడుతూ డిసెంబర్16 నుండి జరిగే అసెంబ్లీ సమావేశాలలో గొర్ల పెంపకం దారుల సమస్యలు పరిష్కారానికి అసెంబ్లీలో గొర్ల పంపిణీ కై ప్రత్యేక చర్య తీసుకొని నగదు బదిలీ ద్వారా అమలు చేయాలన్నారు. అవినీతి సాకుతో రెండో విడత గొర్రెల పంపిణీ చేయకుండా రెండేండ్ల తర్వాత కట్టిన డీడీలను తిరిగి ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని విమర్శించారు. అప్పులు తెచ్చి డీడీలు కట్టిన గొల్ల కురుమలు ఎంతో నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ ప్రమాదాలలో ప్రతిరోజు వందలాది గొర్రెలు మృత్యువాత పడుతున్నాయని చనిపోయిన గొర్రెలకు నష్టపరిహారం అందడం లేదని అన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి గొర్రెలు మేకలు అన్నింటికీ రాష్ట్ర ప్రభుత్వమే నట్టల మందు మరియు తదితర మందులను సరఫరా చేయాలని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ రెండో విడత పంపిణీ చేస్తానన్న హామీ లబ్ధిదారుల వ్యక్తిగత ఎకౌంట్లలోకి 2 లక్షల రూపాయల నగదు బదిలీ చేయాలని... నగదు బదిలీ చేస్తేనే అవినీతికి తావు లేకుండా ఉంటుందని అన్నారు. రెండో విడత పంపిణీ చేస్తానన్న హామీని తక్షణమే ప్రభుత్వం నగదు బదిలీ హామీని అమలు చేసి మాట నిలబెట్టుకోవాలని లేని యెడల ఇందిరా పార్కు వద్ద ధర్నానే కాదు రానున్న రోజుల్లో గొల్ల కురుమల అందరిని ఐక్యం చేసి ప్రజాభవన్ ముట్టించడానికి కూడా వెనుకాడబోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో చర్లపాలెం సొసైటీ అధ్యక్షులు గజ్జి మల్లయ్య, ఎద్దు మహేష్, గాజు చంద్రశేఖర్, గజ్జి యాకయ్య, తండ నరేష్, గజ్జి బీమయ్య, గజ్జి మురళి తదితరులు పాల్గొన్నారు.

### గడ్డం స్వామిదాసుకు ఎల్వోసీ చెక్కును

# అందజేసిన ఎమ్మెల్యే జీఎస్సార్



**భూపాలపల్లి, డిసెంబర్ 15 (జనంసాక్షి):** భూపాలపల్లిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో కొత్తపల్లిగోరి మండలం, జగ్గయ్యపేట గ్రామానికి చెందిన గడ్డం స్వామిదాసుకు రూ.2,50,000/- విలువైన ఎల్వోసీ చెక్కును ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అందజేశారు. స్వామిదాసు గత కొన్ని రోజులుగా గుండె సంబంధిత సమస్యతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కాగా, చికిత్స నిమిత్తం వారికి ప్రభుత్వం నుండి విడుదలైన చెక్కును భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ప్రైవేటు ఆసుపత్రుల్లో ఖరీదైన వైద్యం చేయించుకోలేని నిరుపేదలకు ఎల్వోసి ద్వారా ప్రాణదానం చేస్తున్నాయని అన్నారు.దరఖాస్తు చేసుకున్న కొద్దిగంటల్లోనే ఎల్వోసితో చికిత్స సహాయం పొందుతున్నారన్నారు.

### వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ జాయింట్

# సెక్రటరీగా కలికోట శ్రీనివాస్



**కాటారం,డిసెంబర్ 15(జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కా టారం మండల కేంద్రానికి చెందిన కలికోట శ్రీనివాస్‌ను వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రటరీగా ఆదివారం రోజున తమిళనాడు రాష్ట్రం మదురైలోని తముక్కం ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఇంటర్నేషనల్ కన్వెన్షన్‌లో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ నూతన అధ్యక్షునిగా ప్రమాణ స్వీకారం చేసిన ఇరుకుళ్ళ రామకృష్ణ కలికోట శ్రీనివాస్‌తో ప్రమాణ స్వీకారం చేయించారు. తమిళనాడులోని మదురైలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ అంగరంగ వైభవంగా జరిగింది. జాయింట్ సెక్రటరీ పదవి రావడంతో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ సంస్థ కు,సహకరించిన వాసవి నాయకులకు శ్రీనివాస్ ధన్యవాదాలు తెలియజేసారు.ఈ పదవి తోనాపై బాధ్యత ఇంకొంచెం పెరిగిందని కలికోట శ్రీనివాస్ పేర్కొన్నారు. వాసవి క్లబ్స్ ఇంటర్నే షనల్ ద్వారా సేవా కార్యక్రమాలలో నా వంతుగా కృషి చేస్తానని తెలిపాడు. వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ లో ఉన్నత పదవి పొందిన కలికోట శ్రీనివాస్ ను పలువురు అభినందించారు.

# సహారా బాధితులకు వెంటనే పేమెంట్లు చెల్లించాలి




**భీమదేవరపల్లి డిసెంబర్ 15(జనంసాక):** అఖిల భారత సహారా బాధితుల మనకు దిక్కెవ్వరు అని నినాదంతో దీని పరిష్కారం కోసం అఖిలభారత సహారా బాధితుల ఐక్యవేదిక అధ్వర్యంలో ఈనెల 13న కోహెడ హుస్నాబాద్ పాదయాత్ర ప్రారంభమై భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ కు ఆదివారం చేరుకుంది.ఆల్ ఇండియా జన్ ఆందోళన్ సంఘర్ష న్యాయమ్మోర్చా జాతీయ అధ్యక్షురాలు పూజిత మిశ్రా మాట్లాడుతూ సహారా యజమాన్యం ఏసి గదుల్లో విలాసవం తమైన జీవితం గడుపుతుంటే డబ్బులు కట్టి మేము అతి దుర్భరమైన జీవితాన్ని అనుభవిస్తూ రోడ్డు పడి ధర్నాలు నిరసనలు మేము చేస్తుంటే బిజెపి కేంద్ర ప్రభుత్వం ఎందుకు సహారపై అంత సానుభూతి చూపిస్తుంది అని ప్రశ్నించారు.కనీసం ప్రతిపక్షాలు ఎందుకు మౌనంగా ఉన్నాయి ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా సహారా 86 లక్షల కోట్ల వ్యాపారం నిర్వహిస్తే సంబంధిత స్కీములకు సంబంధించి.మెచ్యూరిటీ పూర్తయిన వారు 13 కోట్ల మంది బాధితులుగా ఉన్నారని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో సహారాలో లక్షల కట్టిన బాధితులు ఉన్నారు.

# నూతన వధువులను ఆస్వాదించిన మాజీ సర్పంచ్



**పర్వతగిరి, డిసెంబర్ 15 (జనంసాక్షి):**పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామానికి చెందిన బైరి అనూష-అశోక్ ఏకైక పుత్రిక పుష్పాలంకరణ మహోత్సవం ఈరోజు హనుమకొండ దీప భవన్ లో జరగగా అట్టి కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన వడ్లకొండ మాజీ సర్పంచ్ అమడగాని రాజు యాదవ్ ఈ కార్యక్రమంలో జుట్టు కొండ నాగయ్య, వడ్డె దుర్గయ్య, బైరి రాజు, పంతంగి రమేష్, అమడగాని సమ్మయ్య, రమేష్ మరియు బంధుమిత్రులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పర్వతగిరి గ్రామ మహా పడిపూజ

**పర్వతగిరి, డిసెంబర్ 15 (జనంసాక్షి):** పర్వతగిరి మండలకేంద్రం రామాలయ ఆవరణం యందు గురు స్వాముల ఆధ్వర్యంలో దాతల సహాయంతో గ్రామ మహాపడి పూజ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. స్వామి వారికి ఎంతో వైభోపేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామియే శరణం అయ్యప్ప.. శరణంశరణం అయ్యప్ప.. స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో ఊరంతా మార్మోగింది. ఈ మహపడిపూజ మహోత్స వానికి పెద్దఎత్తున అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మర ణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు. గ్రామ మహా పడిపూజ కార్యక్రమానికి గురు స్వామి సంపెల్లి పరమేశ్వరరావు, చింతపట్ల మాలతి సోమేశ్వరరావు, జాటోత్ శ్రీనివాస్ నాయక్, శనిగరం రంజిత్ కుమార్, మహాలక్ష్మి ఫర్టిలైజర్ షాప్, కృష్ణా జువెలరీస్, లక్ష్మణాచారి, పోకల బిక్షపతి, పుల్లూరు పరమేశ్వర్, తదితరులు దాతలుగా నిలిచారు. ఈ సందర్భంగా గురు స్వాములు మాట్లాడుతూ పర్వతగిరి గ్రామ మహా పడిపూజ కార్యక్రమానికి దాతలుగా నిలిచిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ వారు వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో కలకాలం వర్ధిల్లాలని దీవెనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు, వివిధ గ్రామాల అయ్యప్ప స్వాములు, గ్రామస్తులు, మహిళలు, అయ్యప్ప స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## సోమేశ్వరునికి నిలువెత్తు తులాభారం సమర్పించిన భక్తుడు

**పాలకుర్తి, డిసెంబర్ 15 (జనంసాక్షి):** శ్రీ సోమేశ్వర లక్ష్మి నరసింహ స్వామికి ఆదివారం భక్తుడు నిలువెత్తు చిల్లర నాణాలను తులాభారంగా సమర్పించాడు. హైదరాబాద్‌కు చెందిన భక్తుడు పబ్బ సోమయ్య ఫస్ట్ వే కరోనాతో తీవ్ర అనారో గ్యానికి గురికాగా శ్రీ సోమేశ్వర స్వామికి నిలువెత్తు చిల్లర నాణములతో తులాభారంగా సమర్పిస్తానని మొక్కుకున్నాడు. ఆరోగ్యం నయం కావడంతో నిలువెత్తు 78 కేజీల రూ 30 వేలు, చిల్లర నాణాలను తులాభారంతో స్వామి వారి హుండీలో పోసి స్వామివారికి మొక్కు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు. సూపర్డెంట్ కొత్తపల్లి వెంకటయ్య, అర్చకులు డివిఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్, మత్తగజం నాగరాజు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే

**పరకాల, డిసెంబర్ 15(జనంసాక్షి):** పరకాల పట్టణంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే సందర్భంగా భాగంగా పరకాల విలీన గ్రామమైన రాజీపేట 6వ వార్డులో ఆదివారం రోజున సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ కమిటీ సభ్యుడు పబ్బ శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే నిరుపేదలకు న్యాయం జరుగుతుందని, ఇల్లు లేని అర్హులైన నిరుపేదలకు ఇండ్లు నిర్మించి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉడుత అరుణ్ కుమార్, మోతె రాజు,గువ్వా సుమలత ,ఈరబోయిన మమత, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా తిరుపతి రెడ్డి జన్మదిన వేడుకలు

◆ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఝాన్సీ రెడ్డి

**పాలకుర్తి, డిసెంబర్ 15 (జనంసాక్షి) :** పాలకుర్తి నియోజకవర్గం లోని తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి తిరుపతి రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, పాలకుర్తి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లావుడియా మంజుల భాస్కర్ నాయక్, పాలకుర్తి కొడకండ్ల దేవరుప్పుల మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, ధరవత్ సురేష్ నాయక్ , నల్ల శ్రీరామ్, మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, పాలకుర్తి మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ధారావత్ రాజేష్ నాయక్, నాయకులు మలుగూరి యాకయ్య గౌడ్, పెనుగొండ రమేష్, అందే యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వాములకు అన్నదానం



**భీమదేవరపల్లి డిసెంబర్ 15(జనంసాక్షి):** అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములకు భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామానికి చెందిన పిసర సుమన్,కల్పన దంపతులు ఆదివారం భీమదేవరపల్లి భీమేశ్వర ఆలయంలో అన్నదానం చేశారు. దగ్గరుండి అయ్యప్ప స్వాములకు భోజనాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా ఎన్నో రోజులుగా అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయాలనుకుంటున్నామని ఆ కోరిక నేడు నెరవేరిందని వర్షం వ్యక్తం చేశారు.

## సహారా బాధితులకు వెంటనే పేటెంట్లు చెల్లించాలి

**భీమదేవరపల్లి, డిసెంబర్ 15(జనంసాక్షి) :** అఖిలభారత సహారా బాధితుల మనకు దిక్కెవ్వరు దీని పరిష్కారం కోసం అఖిలభారత సహారా బాధితుల ఐక్యవేదిక అధ్వర్యంలో ఈనెల 13న కోహెడ హుస్నాబాద్ పాదయాత్ర ప్రారంభమై భీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌కు ఆదివారం చేరుకుంది.ఆల్ ఇండియా జన్ ఆందోళన్ సంఘర్ష న్యాయమ్మోర్చా జాతీయ అధ్యక్షురాలు పూజిత మిశ్రా మాట్లాడుతూ సహారా యజమాన్యం ఏసి గదుల్లో విలాసవంతమైన జీవితం గడుపుతుంటే డబ్బులు కట్టి మేము అతి దుర్భరమైన జీవితాన్ని అనుభవిస్తూ రోడ్డు పడి ధర్నాలు నిరసనలు మేము చేస్తుంటే బిజెపి కేంద్ర ప్రభుత్వం ఎందుకు సహారపై అంత సానుభూతి చూపిస్తుంది అని ప్రశ్నించారు.కనీసం ప్రతిపక్షాలు ఎందుకు మౌనంగా ఉన్నాయి ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా సహారా 86 లక్షల కోట్ల వ్యాపారం నిర్వహిస్తే సంబంధిత స్కీములకు సంబంధించి.మెచ్యూరిటీ పూర్తయిన వారు 13 కోట్ల మంది బాధితులుగా ఉన్నారని ఆమె అన్నారు.




## షటిల్ టోర్నమెంట్ను ప్రారంభించిన దుద్దిల్ల శ్రీనుబాబు

**కాటారం,(జనంసాక్షి):** గారేపల్లి సువిద్య స్కూల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన షటిల్ టోర్నమెంట్ శ్రీపాద చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహోదరుడు, దుద్దిల్ల శ్రీను బాబు ప్రారంభించారు. శనివారం రాత్రి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం గారేపల్లి సువిద్య పాఠశాల ఆవరణంలో నిర్వహిస్తున్న షటిల్ టోర్నమెంట్ ను శ్రీను బాబు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ తల్లిదండ్రుల ప్రోత్సాహంతో క్రీడాకారులు తమ ఊరికి సేవ చేయాలని, క్రీడలలో గెలుపోటములు సహజమన్నారు. క్రీడలు పోరాట పటిమను పటిష్టపరుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ మాజీ అధ్యక్షులు పంతకాని సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు చీమల సందీప్, మహిళ విభాగం అధ్యక్షురాలు జాడి మహేశ్వరి, సువిద్య పాఠశాల చైర్మన్ కొట్టే శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఒక్కొక్కరిని వ్యక్తిగతంగా కలుస్తూ కరచాలనం చేసీ శ్రీనుబాబు పరిచయ కార్యక్రమం ఆద్యంతం ఆసక్తికరంగా కొనసాగింది.




## రుద్రారం రోడ్డు నిర్మాణంతో ప్రజలకు అవస్థ

◆ దుమ్ము దూళితో ప్రజలకు అనారోగ్యము



**మల్హర్, డిసెంబర్ 14(జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లా మల్హర్ మండల పరదిలోని కొయ్యూరు గ్రామం నుంచి రుద్రారం వరకు రహదారి నిర్మాణానికి మొరం, కంకర, తరలిస్తున్నా భారీ వాహనాల వల్ల వచ్చే దుమ్ము, దూళి, తో సమీపంలో ఉన్నా గ్రామాల ప్రజలు చాలా ఇబ్బంది పడుచున్నారు.రోడ్డు పనులు నిర్వహిస్తున్న కాంట్రాక్టర్ కు దుమ్ము దూళి తో ఇబ్బంది పడుచున్నాము అని సమీపంలో ఉన్నా గ్రామస్తులు మోర పెట్టుకున్నా సంబంధిత కాంట్రాక్టర్ పెడచేవినా పెట్టడంతో సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలి అని గ్రామస్తులు కోరుచున్నారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకొని రోడ్డు నిర్మాణం చెయాలిసి ఉండగా సంబంధిత కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వహిస్తున్నాడని గ్రామస్తులు అరోపిస్తున్నారు.

## అటవీ గ్రామాల గుత్తి కోయ ప్రజలకు దుప్పట్లు స్వెటర్స్ పంపిణీ

◆ సిఐ అనుముల శ్రీనివాస్ ◆ ఎస్సై తాజుద్దీన్



**ఏటూరునాగారం,డిసెంబర్15(జనంసాక్షి):** మండలంలోని అటవీ గ్రామాల గుత్తి కోయ ప్రజలకు 300 దుప్పట్లు, 220స్వెటర్స్, 100 మప్లర్స్, పీపుల్ హెల్పింగ్ 0 చిల్డ్రన్స్ సంస్థ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఆదివారం సీఐ అనుముల శ్రీనివాస్, ఎస్సై తాజుద్దీన్ గుత్తి కోయగూడాలు ముసలమ్మ తోగూడెం, మోడ్యాల తోగూడెం, చింతలపాడు, గుర్రాల బావిలో గూడెం ప్రజలకు పంపిణీ చేశారు.సందర్భంగా వారు మాట్లాడుతూ ఎముకలు కోరికే చలి నుండి అటవీ గ్రామాల ప్రజలకు రక్షణ కల్పించడం కోసం స్వచ్ఛంద సేవా సంస్థ సహకారంతో దుప్పట్లు సామాగ్రి అందించడం జరిగిందని, గుడాలలో ఏమన్నా సమస్యలు నెలకొన్నట్లయితే తమ దృష్టికి తీసుకొని రావాలని సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు భోగం సంతోష్, శ్రీకాంత్, ప్రసన్న, అఖిల తదితరులు పాల్గొన్నారు.



## క్లాస్మేట్ కుటుంబానికి ఆపన్నహస్తం అందించిన తోటి స్నేహితులు

**పాలకుర్తి, డిసెంబర్ 15 (జనంసాక్షి) :** ఇటీవల అనారోగ్యానికి గురై, మండల కేంద్రానికి చెందిన కన్నెబోయిన రమేష్ మరణించగా, చనిపోయిన స్నేహితుని కుటుంబానికి 2001-2002 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన మిత్రులందరూ కలసి 61, వేల 301 రూపాయలు జమ చేసి , మృతుడి కూతురు పేరు మీద పోస్ట్ ఆఫీస్‌లో పిక్స్ డిపాజిట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న మిత్రులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు.భవిష్యత్తులో కూడా మన పదవ తరగతి మిత్రులకు ఎలాంటి సంఘటనలు జరిగిన ఆదుకోవడంలో బ్యాచ్ ముందుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కత్తుల రామ చందర్ యాదవ్, దుంపల సంపత్. చిలుకమారి శ్రీధర్ చిదురాల రాజు,ఎండి, రహేమాన్.జిట్టబోయిన సంతోష్.గుంటిపల్లి గోవర్ధన్.రేగుల పర్శరాములు.పోగు గోపి. ఎండి, రహీమ్.ఎండి, తాహిర్. మిత్రులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజులు సత్తా చాటాలి

◆ మాజీ సైనిక వైద్యాధికారి డాక్టర్ కల్నన్ బిక్షపతి



**పాలకుర్తి, డిసెంబర్ 15 (జనంసాక్షి) :**రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజులు తమ సత్తా పారని మాజీ సైనిక వైద్యాధికారి డాక్టర్ కల్నన్ బిక్షపతి ముదిరాజులకు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో గల ముదిరాజ్ కమ్యూనిటీ హాల్లో ముదిరాజ్ సొసైటీ అధ్యక్షుడు దాసరి మధు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కల్నన్ బిక్షపతిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ ముదిరాజులు రాజకీయ పార్టీలకు ఓటు బ్యాంకుగా మారకూడదని సూచించారు. రాజకీయ పార్టీలకు ముదిరాజుల ఓట్లే కీలకమని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజులు ప్రజాప్రతినిధులుగా గెలుపొందాలని సూచించారు. పార్టీలకతీతంగా ముదిరాజులు ఐక్యంగా ఉంటేనే రాజకీయ పార్టీల్లో వణుకు పుడుతుందని తెలిపారు. ముదిరాజులు రాజకీయంగా ఎదిగినప్పుడే సమాజంలో గౌరవ దక్కుతుందని అన్నారు. హక్కుల సాధన కోసం ముదిరాజులు ఐక్యంగా పోరాడాలని, ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ముదిరాజులు జనాభాలో సగభాగంగా ఉన్నారని, రాజకీయ అవకాశాలను హక్కుగా సాధించుకోవాలని సూచించారు. ముదిరాజుల ఐక్యతకు రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలు ఆదర్శం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి మాజీ ఉపసర్పంచ్ తరాల చంద్రబాబు, నాయకులు మామిండ్ల శ్రీను, కత్తి దస్తగిరి, దేశ బోయిన శ్రీనివాస్, మామిండ్ల సోమయ్య, జీడి నిరంజన్, మామిండ్ల (ఫోనెక్స్) యాకయ్య, మామిండ్ల లక్ష్మణ్, జీడి శోభన్ బాబు, తెల్లబోయిన సోమల్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉనికి కోసం ప్రెస్ మీట్‌లు సరికాదు

◆ మండల అధ్యక్షుడు దయానంద్



**ఖానాపూర్,(జనంసాక్షి):** బిఆర్ఎస్ పార్టీ నాయకులు తమ ఉనికిని కాపాడుకునే ప్రయత్నంలో భాగమే ప్రెస్ మీట్‌లు ఇస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు దొనికేని దయానంద్ అన్నారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. కాగితాలకే అభివృద్ధిని పరిమితం చేసిన ఘనత బి.ఆర్.ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని ఎద్దేవా చేశారు. టెంకాయలు కొట్టి అభివృద్ధి చేశామని చూపించిన నాయకులు అభివృద్ధి చేసి శిలాఫలకాలు పెడితే ఎందుకు జీర్ణించుకోలేకపోతున్నారో అర్థం కావడం లేదని అన్నారు. ఏమైనా సలహాలు సూచనలు ఉంటే ప్రభుత్వానికి సూచించాలి తప్ప అభివృద్ధిని చూసి ఓర్వలేక స్థాయిని మరిచి ప్రెస్ మీట్‌లు ఇవ్వడం సరికాదని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం మాట్లాడుతూ మున్సిపల్ అభివృద్ధిని అడ్డుకున్న ఘనత బి.ఆర్.ఎస్ నాయకులకే దక్కుతుందని అన్నారు. రోడ్డు వెడల్పు పనులను కోర్టు స్టే ద్వారా ఆపింది మీరు కాదా అని బిఆర్ఎస్ పార్టీ నాయకులను ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు నిమ్మల రమేష్, మునిసిపల్ వైస్ చైర్మన్ కావలి సంతోష్, కౌన్సిలర్ కిషోర్ నాయక్, మైనార్టీ సెల్ పట్టణ శాఖ అధ్యక్షుడు షౌకత్ పాషా, మండల కో ఆప్షన్ సభ్యుడు మాజీద్, నాయకులు తోట సత్యం, కడార్ల గంగా నరసయ్య, కట్ట శ్రీనివాస్, జన్నారపు శంకర్, మీర్జా బేగ్, బి.రాజేందర్, శేషాద్రి, గంగాధర్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# వివోఏ ఆకుల వసంతకు అండగా తోటి వివోఏలు

◆ మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో వివోఏ వసంతను పరామర్శించిన తోటి వివోఏలు

◆ అసత్య ప్రచారాలతో ప్రాణాలు తీసుకునే పరిస్థితి కల్పించడం సరికాదు మండల వివోఏలు



**బయ్యారం,డిసెంబర్15 (జనంసాక్షి):** బయ్యారం మండలంలోని బాలాజీపేట గ్రామ వివోఏ ఆకుల వసంతను మానసికంగా వేధించి ప్రాణాలు తీసుకునే పరిస్థితిని కల్పించడం సరికాదని మండలంలోని వివోఏ లు అభిప్రాయపడ్డారు.గ్రూపు సభ్యుల నుండి శ్రీనిధి లోన్ రికవరీ సమయంలో రూ. 80 నుంచి 90 అదనంగా తీసుకున్నారని ఆరోపణలో నిజం లేదని,శ్రీనిధి రీ పేమెంట్ సమయంలో ఒక రోజు ఆలస్యమైన అదనపు వడ్డీలు పడుతున్నాయని,లోన్ పూర్తయ్యాక డీసీబీ ప్రకారం లెక్కలు చేసి సరిచేసుకోవడం జరుగుతుందని వారు తెలిపారు.గత మూడు నెలల నుండి డీసీబీ రాని కారణంగా అపోహలకు అవకాశం ఏర్పడిందని,ఇంటి కిరాయి పేరుతో 3500 వసూలు చేస్తున్నారని ఆరోపించడం అవాస్తవమన్నారు.జి.ఓ నెం. 58 ప్రకారం వివో అదనపు ఆదాయం నుండి రూ.3 వేలు,వివో అధ్యక్షురాలు మండల సమాఖ్య వెళ్లినందుకు రూ.400 చెల్లించడం జరుగుతుందని, కానీ ఇంటి అద్దె పేరుతో రూ. 3,500 అనేది అవాస్తవమన్నారు. వాస్తవ విషయాలను వివో సభ్యులందరికీ వివరించడానికి గ్రామ పంచాయితీలో ఈనెల 12 వివోఏ ఆకుల వసంత గ్రామ పెద్దల సమక్షంలో సభ్యులందరికీ తెలియజేయుటకు సమావేశమేర్పచుకున్నప్పటికీ సభ్యులు ఎవరు రాలేదన్నారు. వివోఏ పరువు ప్రతిష్టలు దెబ్బతీసే ప్రచారం చేస్తున్నారు.ఇప్పటికైనా పరువుప్రతిష్టలను భంగం కలిగించే విధంగా ప్రచారాలు మానుకొని సమన్వయంతో పరిష్కరించుకోవాలన్నారు.

# బిజెపి భూత్ అధ్యక్షుల ఎన్నిక



**ఖానాపూర్ రూరల్ (జనంసాక్షి):** ఖానాపూర్ టౌన్‌లోని 235,241 భూత్ నంబర్ గల అధ్యక్షుల ఎన్ని క ఆదివారం శక్తి కేంద్రాల ఎన్నికల అధికారి రమేష్ జిల్లా సంస్థా గత ఎన్నికల అధికారి సామ రాజేశ్వర్ జిల్లా అధ్యక్షుడు కునింటి అంజు కుమార్ రెడ్డి పర్యవేక్షణ లో భూత్ ఎన్నికలు నిర్వహించడం జరిగింది ఈ ఎన్నికలో 235 ఇంద్రనగర్ భూత్ అధ్యక్షుడు గా కొండవేణి సంతోష్ ను ఎన్నుకోగా కార్యదర్శిగా మెంగు ప్రకాష్ ఎన్నికయ్యారు అలాగే 241 భూత్ అధ్యక్షుడుగా గోడపురం సందీప్ ఎన్నుకోగా కార్యదర్శిగా దుర్గి అజయ్ గౌడ్ ను ఎన్నుకున్నారు.ఎన్నికల అనంతరం బిజెపి జిల్లా అధ్యక్షుడు అంజు కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు హామీలు ఇచ్చి ఈ రోజు ప్రజలను వచించి అధికారంలోకి వచ్చిందని అమలు కానీ హామీలతో కాలయాపన చేస్తోంది అని ఆయన అన్నారు.రాబోయే రోజుల్లోసం స్థాగతంగా భూత్, మండల కమిటీలు పూర్తి చేసుకొని ఈ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టి ఇచ్చిన హామీలు అమలు చేసేంత వరకు ఉద్యమ రూపం లో పోరాటం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సభ్యత్వ సహా కోఆర్డినేటర్ ఆకుల శ్రీనివాస్,మండల అధ్యక్షుడు నాయిని సంతోష్ నాయకులు గోపాల్ రెడ్డి,శ్రీనివాస్,రమేష్ పాల్గొన్నారు.

# కండక్టర్ సాగర్‌ను సన్మానించిన దొమ్మటి సాంబయ్య



**పరకాల,డిసెంబర్ 15 (జనంసాక్షి):**పరకాల ఆర్టీసీ డిపోకు చెందిన కండక్టర్ సాగర్ ఇటీవల వైజాగ్ లో జరిగిన ఆల్ స్టేట్స్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ యూనియన్ ఆల్ ఆలిండియా నేషనల్ అథ్లెటిక్స్ పోటీలో డిస్కస్ త్రో పురుషుల విభాగం లో కాంస్య పతకం సాధించిన సందర్భంగా ఆదివారం రోజున ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో టిపిసిసి ఉపాధ్యక్షులు దోమ్మటి సాంబయ్య , హన్మకొండ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి అజీజ్ ఖాన్ , తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అధ్యక్షుడు సోదా రామకృష్ణ సాగర్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇకముందు ఎన్నో పథకాలు సాధించి తెలంగాణ ఆర్టీసీకి మంచి పేరు తీసుకురావాలని అన్నారు, సెక్రటరీ ఈ ఆర్ ప్రసాద్ మాట్లాడుతూ పరకాల డిపోకు పేరు తెచ్చినందుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్, మండల, పట్టణ అధ్యక్షులు, పరకాల మున్సిపల్ కౌన్సిలర్స్ , కబడ్డీ అసోసియేషన్ నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు ఆర్టీసీ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయ్ యూనియన్ అధ్యక్షులు లౌడియా గోవర్ధన్ నాయక్, చీఫ్ అడ్వైజర్ పి సురయ్య , వర్కింగ్ ప్రెసిడెంట్ ఓ రవీందర్ ,ఎమ్ సునీత, గ్యారేజీ సెక్రెటరీ ఏకే స్వామి పాల్గొన్నారు.

# పన్నెల జనార్ధన్‌కు ఘన సన్మానం



**ఖానాపూర్ డిసెంబర్ 15 (జనంసాక్షి):** నియోజకవర్గ కేంద్రానికి చెందిన ప్రవాస భారతీయుడు, మానసిక వేత్త పన్నెల జనార్ధన్ ను పట్టణంలోని అంబేడ్కర్ నగర్ కాలనీవాసులు ఘనంగా సన్మానిం చారు. ఆదివారం అంబేడ్కర్ నగర్ కాలనీకి చెందిన సంగర్తి జానీ కవిత దంపతుల అకాల మరణం అనంతరం చిన్నారులను కలిసేం దుకు ఆయన వెళ్లారు. ఈ సందర్భంగా చిన్నారులకు లక్ష రూపాయల జీవిత బీమా చేసినట్లు తెలిపారు. జనార్ధన్ సేవలను కొనియాడుతూ కాలనీవాసులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. జనార్ధ న్ అమెరికాలో నివసిస్తున్నప్పటికీ స్థానికంగా నిరుపేదల పట్ల సేవా భావాన్ని తనవంతుగా వ్యక్త పరుస్తున్న తీరును కాలనీవాసులు అభినందించారు. ఈ కార్యక్రమంలో జన్నారపు శంకర్, చింతపండు రవి, బిసి రమేష్, వేల్పుల అశోక్, మొఘగూరు నరేందర్, కొప్పుల భీమేష్, లింగాల అంజన్న, సంగర్తి నాగరాజు, రేగుల లక్పతి, లెక్కల రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన గోవర్ధన్




**నల్లబెల్లి, డిసెంబర్ 15 (జనంసాక్షి):** నల్లబెల్లి మండల నూతన ఎస్సైగా వి. గోవర్ధన్ ఆదివారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ ఎస్సైగా పనిచేసిన ప్రశాంత్ బాబు బదిలీపై వెల్లగా అతని స్థానంలో గోవర్ధన్ బాధ్యతలు చేపట్టారు. నూతన ఎస్సైకి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.